

రాయపర్తి : మైలారంలో మొక్క నాటుతున్న మంత్రి ఎర్రబెల్లి, చిత్రంలో కలెక్టర్ ప్రావీణ్య



ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో మొక్కకు నీళ్లు పోస్తున్న సీఎండీ గోపాల్‌రావు



వర్ధన్నపేట : కట్ర్యాలలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్, అటవీ అధికారులు



కాటారంలో హరితోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు



మహబూబాబాద్‌లోని అనంతారం మోడల్ స్కూల్‌లో నాటిన మొక్కలతో..



భూపాలపల్లిలో హరితోత్సవంలో మంత్రి సత్యవతి, ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ భవేశ్‌మిశ్రా



మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లి అర్బన్ పార్కులో నాటిన మొక్కతో సెల్ఫీ తీసుకుంటూ..




భూపాలపల్లిలోని ఎకో పార్క్‌లో మొక్కలు నడుమ ఆకట్టుకుంటున్న హరితహారం పెయింటింగ్





జూపార్క్‌లో మొక్కకు నీళ్లు పోస్తున్న చీఫ్ విప్ దాస్యం, కలెక్టర్ సిక్తా పట్నాయక్, మేయర్, కమిషనర్



ఎల్కతుర్తి : వన విహార్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



తాడ్వాయి : మేడారంలో ఆదివాసీ మ్యూజియం ఆవరణలో మొక్క నాటుతున్న అటవీ, జీపీ అధికారులు, సిబ్బంది



# పచ్చని పండుగ..

## ఊరూరా ఘనంగా తెలంగాణ హరితోత్సవం

'తెలంగాణ హరితోత్సవం' ఊరూరా ఉత్సాహంగా సాగింది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు సబ్బండ వర్గాలు భాగస్వామ్యంతో యజ్ఞంలా జరిగింది. అలాగే అడవుల విశిష్టత, పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర, సంరక్షణపై అంతటా అవగాహన ర్యాలీలు, మానవహారాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటిన మొక్కల వద్ద సెల్ఫీలు దిగి మురిసిపోయారు. - నమస్తే నెట్‌వర్క్, జూన్ 19

- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది
- హరిత యజ్ఞంలో భాగస్వాములైన సబ్బండ వర్గాలు
- మానుకోటలో ఉత్సాహంగా ర్యాలీలు, మానవహారాలు
- 'హరితహారం' పోటీల విజేతలకు జ్ఞాపికల అందజేత
- మైలారం, భూపాలపల్లిలో పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి
- కొత్తగా పల్లెల్లో సంపద వనాల ఏర్పాటు

పాలకుర్తిలో జనగామ కలెక్టర్ శివలింగయ్య, రాయపర్తి మండలం మైలారం రిజర్వాయర్ కట్టపై జరిగిన హరితోత్సవంలో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మొక్కలు నాటారు. భూపాలపల్లిలోని ఆచార్య జయశంకర్ అర్బన్ ఎకో పార్క్‌లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఎస్పీ సురేందర్‌రెడ్డితో కలిసి గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, హనుమకొండలోని జూపార్కులో మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. మహబూబాబాద్ శివారు జమాండ్లపల్లి అర్బన్ పార్క్‌లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్రపవార్ భాగస్వాములయ్యారు. వర్ధన్నపేటలో అరూరి రమేశ్, పాకాల చెరువు వద్ద ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్‌లోని ఓ సిటీలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జనగామలోని వడ్లకొండలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జాకారంలోని ఫారెస్ట్ బ్లాక్‌లో ములుగు కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఎస్సీ గౌష్ ఆలం పాల్గొన్నారు. అంతటా డీఎఫ్‌వోలు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.



మొక్క నాటుతున్న హనుమకొండ జూపార్క్ ఉద్యోగులు



భూపాలపల్లిలోని సుభాష్‌కాలనీలో మొక్కలు నాటుతున్న సింగరేణి అధికారులు, కాలనీవాసులు



మహబూబాబాద్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్‌చంద్ర పవార్



జనగామలో మొక్క నాటి సంరక్షణపై జాగ్రత్తలు చెబుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థుల మానవహారం



హనుమకొండలోని జూపార్క్‌లో స్టాల్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు